శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి నారాయణ



**నెల్లూరు, జులై 22, ప్రభాతవార్త – వైద్యం** అమరావతిలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభ మయ్యారు. ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయ సభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశాల్లో కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు పాల్గొన్నారు.

## యాప్‌ను ప్రారంభించిన బింధుమీనన్



**నెల్లూరు, జులై 22, ప్రభాతవార్త – వైద్యం** మైగ్రేన్‌తో బాధపడే రోగులకు న్యూరో కేర్ యాప్ ఎంతో ఉపయోగకరమని, ఆ యాప్ రోగులను నిత్యం పర్యవేక్షిస్తూ వారి యొక్క ఆరోగ్య సమాచారాన్ని సంబందిత వైద్యులకు చేరవేస్తుందని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ బింధుమీనన్ వెల్లడించారు. ప్రపంచ మెదడు దినోత్సవం సందర్భంగా నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్యతో కలిసి బింధుమీనన్ న్యూరో కేర్ యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బింధు మీనన్ మాట్లాడుతూ ప్రపంచ మెదడు దినోత్సవంలో భాగంగా ఈ ఏడాది మెదడు ఆరోగ్య, నరాల సంబంధిత రుగ్మతల నివారణ అనే థీమ్‌తో వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ న్యూరాలజీతో కలిసి మెదడు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ న్యూరాలజీతో కలిసి మెదడు, నరాల రుగ్మతలు గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా వివేకానంద ఎడ్యుకేషన్ సొసైటీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధన బృందంతో కలిసి న్యూరోకేర్ యాప్‌ను రూపొందించామన్నారు. మైగ్రేన్ రోగులు, న్యూరాలజీ వైద్యుల మధ్య కమ్యూనికేషన్‌ను ఈ మొబైల్ యాప్ పెంపొందిస్తుందని డాక్టర్ బింధు మీనన్ తెలియజేశారు. మైగ్రేన్ రోగులు ఈ యాప్‌లో బటన్ నొక్కడం ద్వారా వారి పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు వైద్యులకు తెలిస్తుందని దానికి అనుగుణంగా వైద్యులు అప్రమత్తమయ్యి, వారికి సరైన వైద్యం సకాలంలో అందించగలుగుతారని పేర్కొన్నారు. అంతే కాకుండా రోగిని ప్రతి రోజూ వారి దినచర్యను తెలియజేయడమే కాకుండా చిట్కాలను కూడా తెలియజేస్తుందన్నారు. మైగ్రేన్ బాధితల జీవితాలను మెరుగుపరచడమే న్యూరో కేర్ యాప్ యొక్క లక్ష్యమని డాక్టర్ బింధుమీనన్ మీడియాకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజిషియన్ల డాక్టర్‌రశ్మి, డాక్టర్ శివతదితరులు పాల్గొన్నారు.

## ఎనెల్‌లో ఉచిత వైద్య శిబిరం



**నెల్లూరు, జులై 22, ప్రభాతవార్త – వైద్యం** ప్రపంచ బ్రెయిన్ డే సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక మాగుంట లే అవుట్‌లోని ఎనెల్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించిన మెదడు, నరాలకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆసుపత్రి న్యూరాలజి విభాగం డాక్టర్లు కుంకాల లావణ్య, హరితకుమారిలు 100 మందికి పైగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు, వారి సహాయకులకు కలిపి ఆసుపత్రిలో అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ లావణ్య మాట్లాడుతూ మారిన ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవన విధానం వల్ల మెదడు, నరాలకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయన్నారు. అందువల్ల ప్రజలు తమ జీవన విధానాన్ని మార్చుకోవాలన్నారు. సకాలంలో ఆహారం తీసుకుని సమయానికి నిదురపోవాలన్నారు. మెదడుకు తగినంత విశ్రాంతి అవసరమన్నారు. బ్రెయిన్ స్ట్రోక్, ఫిట్స్ లాంటివి రావడానికి కారణాలు, జాగ్రత్తలు గురించి వివరించారు. ఎనెల్ హాస్పిటల్ నందు ప్రతి నెల ఒకరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రోగులకు వైద్య సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రజీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు లేని ఎస్టీలకు ఆధార్ ఇప్పించండి
## కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు అర్బన్, జులై 22, ప్రభాతవార్త** జిల్లాలో ఎలాంటి ఆధారాలు లేకుండా ఆధార్ కార్డులకు నోచుకోని 10 వేల మంది ఎస్టిలకు ఆధార్ కార్డులు ఇవ్వడానికి ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ సూచించారు. కొంత మంది ఎస్‌టిలకు ఆదార్ కార్డులు ఇవ్వడానికి ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ సూచించారు. కొంత మంది ఎస్‌టిలకు ఆధార్ లేనందున వారికిప్రభుత్వం నఉండి వివిధ మైన లబ్ధి అందడం లేదని, కనుక ఆధార్ కార్డుల జారీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సచివాలయాలకు వారిని తీసుకొచ్చి ఆధార్ కోసం దరఖాస్తులు చేయించాలని సూచించారు.

**– నేటి నుంచి ఆధార్ ప్రత్యేక క్యాంపులు** ఈ నెల 23వ తేది నుంచి 27వ తేది వరకు జిల్లాలో ఆధార్ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ చెప్పారు. ఆధార్ క్యాంపులను క్షేత్రస్థాయిలో బాగా ప్రచారం చేయాలని ఎంపిడిఓలకు సూచించారు. అలాగే చిన్నపిల్లలకు నూతన ఆధార్ కార్డుల జారీ 5 నుంచి 15 ఏళ్ల మద్య వయస్సు గల వారికి ఆధార్ బయోమెట్రిక్, 18 ఏళ్ల వయస్సు పైబడిన వారి ఆధార్ అప్డేడేషన్‌ను విరివిగా చేపట్టి ఆధార్ సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపులను అందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

## తలుపూరుపాడులో
## వైభవంగా పోలేరమ్మ జాతర మహోత్సవం



**సంగం జులై 22 ప్రభాతవార్త** సంగంమండలం తలుపూరుపాడు గ్రామంలో వైభవంగా పోలేరమ్మ జాతరమహోత్సవాన్ని నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని గ్రామ దేవత పోలేరమ్మను దర్శించుకున్నారు. ఆలయం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మతసామరస్యాన్నిచాటిచెబుతు గ్రామ సర్పంచ్ షేక్ నాజున్నీ,టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్.బాబు, నాయకులు షేక్.ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

## దత్తాత్రేయని కలిసిన బీద రవిచంద్ర



**నెల్లూరు, జులై 22, ప్రభాతవార్త – వైద్యం** హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయని సోమవారం విజయవాడలోని వివంత గ్రాండ్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గవర్నర్‌ని బీద శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. వారితో తమకు గల అనుబంధాన్ని ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు.ఆయనతోపాటు రాష్ట్రఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఉన్నారు

## భారీ వర్షాలు నేపథ్యంలో అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు



**నెల్లూరు అర్బన్, జులై 22, ప్రభాతవార్త** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నందున అన్ని ముందస్తు చర్యలు చేపట్టేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా వుండాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం రాకముందు, వచ్చిన తరువాత చేపట్టాల్సిన చర్యలపై పూర్తిగా సన్నద్ధత కావాలన్నారు. ప్రధానంగా ఇరిగేషన్, పంచాయితీ, రెవెన్యూ, విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువుల స్థితిగతులను పరిశీలించి అవసరమైన చోట చెరువు కట్టల మరమ్మతులు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పంచాయితీ శాఖల అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాల వల్ల ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధుమాధవన్,డిఆర్‌వో లవన్న, డిఎంఅండ్‌హెచ్ఓ పెంచలయ్య, ఇరిగేషన్, విద్యుత్, సోమశిల ఎస్ఇలు కృష్ణమోహన్, విజయన్, వెంకటరమణారెడ్డి, జడ్పిసిఇవో కన్నమనాయుడు, ఉద్యానవన శాఖాధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి ఆలయం..విచారణలో గోప్యత ఎందుకు
## అధికారులు వాస్తవాలు బయటపెట్టాలి




**బుచ్చి జులై 22 ప్రభాతవార్త** లక్షలాది మంది భక్తుల కొంగు బంగారమైన జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయంలో 3 రోజులు విచారణ నిర్వహించిన అధికారులు వాస్తవాలు బయటపెట్టకుండా ఎందుకు గోప్యంగా ఉంచారు అన్న దానిపై భక్తులు ప్రశ్నిస్తున్నారు.

జొన్నవాడ కామాక్షితాయి అంటే రాష్ట్ర వ్యాప్తంగా భక్తులకు ఎంతో అపారనమ్మకం వారి కోర్కెలు తీరిన వెంటనే అమ్మవారికి లక్షల రూపాయాల విలువైన బంగారు,ఇతర కానుకాలు అమ్మవారికి సమర్పిస్తుంటారు.గత రెండు 3 రోజుల నుండి డిసి స్థాయిలో విచారణ నిర్వహించి వాస్తవాలను బయటపెట్టకుండా మీడియాకు కూడా తెలియకుండా ఎందుకు జాగ్రత్త పడ్డారు .అన్న సందేహాలు వినిపిస్తున్నాయి. 5 సంవత్సరాలు మౌనంగాఉన్న దేవాదాయ శాఖ అధికారులు ఉన్నపళంగా విచారణచేపట్టడం ,వాస్తవాలు బయటపెట్టకుండా వెళ్లిపోవడం చూసిన భక్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.అమ్మవారికి భక్తులు సమర్పించిన బంగారు కానుకలు అన్ని ఉన్నాయా,పిక్సెడ్ డిపాజిట్లు భద్రంగా ఉన్నాయా! అసలు అర్చకులు ఎంతమంది,బినామి అర్చకులు ఎంతమంది, పూర్తి స్థాయిలో అధికారులు బయటపెట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు. 3 రోజులు విచారణ చేపడితే అధికారులు మీడియా చెప్పకుండా ఉండడంతో ఆంతర్యమేమిటి ఇకనైనా అధికారులు విచారణలో వాస్తవాలు బయటపెట్టాలని భక్తులు కోరుతున్నారు.

## జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించాలి



**నెల్లూరు అర్బన్, జులై 22, ప్రభాతవార్త** సోమవారం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరం నుంచి జిల్లాలోని ఎంపిడిఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించి పురోగతి చూపించాలన్నారు. ప్రధానంగా కుల ధ్రువీకరణ పత్రాలను క్షేత్రస్థాయిలో విచారించి త్వరగా మంజూరు చేయాలన్నారు. ఏ కారణం లేకుండా సర్టిఫికేట్లను తిరస్కరించవద్దన్నారు. జిల్లాలో రాపూరు, బోగోలు మండలాల్లో ఎక్కువగా రెవెన్యూ సర్టిఫికేట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వున్న తహశీల్దార్లను రిలీవ్ చేసే ప్రసక్తే లేదన్నారు. అలాగే మ్యూటేషన్లను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని, ఏవైనా సాంకేతిక సమస్యలుంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డిఎల్‌పివోలు, ఎంపిడిఓలు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. కాలువల్లో పూడికతీత, పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు డైలీ యాక్షన్ ప్లాన్ రూపొందించిన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. పైపులైన్లు లీకేజీలు లేకుండా చూడాలని, స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎవరైనా పారిశుద్ధ్య పనుల విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబును కలిసిన జిల్లా నేతలు



**నెల్లూరు,జులై22 ప్రభాతవార్త–విద్య** జనసేన పార్టీ కేంద్ర కార్యాలంలో సోమవారం ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోణిదల నాగబాబును, ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ను జాతీయ మీడియా ప్రతినిది వేముల పాటి అజయ్‌కుమార్ సమక్షంలో జిల్లా నేతలు మరా ్యధ పూర్వకంగా కలిశారు.నాగబాబు మాట్లాడుతు రాష్ట్రంలో ఏ ఇరత పార్టీ చేపట్టని కార్యకర్తలకు బరోసా ఇచ్చే కార్యక్రమాన్ని జనసేన ప్రారంభించటం జరిగిందని తెలిపారు. క్రీయాశీలక సభ్యత్వాని తీసుకున్న అందరికి ఒక్కొక్కరికి రూ.5 లక్షల ప్రభాదభీమా వర్తిస్తుందన్నారు. కష్టకాలంలో కుటుంబ పెద్ద మరణిస్తే పాలసీ నగదు వారి కుటుంబానికి తోడ్పాటు నందిస్తుందని, దీనిని దీనిని మహాయజ్ఞంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలకు ఈ క్రీయాశీలక సభ్యత్వ నమోదు బరోసాను ఇస్తుందన్నారు.త్వరలోనే అధికారికంగా ప్రారంభించనున్న జిల్లా పార్టీ ప్రధాన కార్యాలయ ప్రారంబోత్సవానికి తాను హాజరు అవుతానని, అందరూ కలిసి కట్టుగా పనిచేసి జిల్లా లో పార్టీని బలోపేతం చేయ్యాలన్నారు. అనంతరం ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ దంపతులు నాగబాబుకు అరుదైన మొక్కను బహూకరించి సత్కరించారు. నాగబాబును కలిసిన వారిలో కోర్ కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్, జిల్లా కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్,గుడి హరిరెడ్డి, సీనియర్ నాయకులు ఏటూరి రవికుమార్, కారంపూడి కృష్ణారెడ్డి, గుర్రం కిషోర్ బాబు, పెనుమర్తి శేఖర్, విజయలక్ష్మి, ప్రశాంత్‌గౌడ్, మురళీ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఏపీ యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం



నెల్లూరు అర్బన్, జులై 22, ప్రభాతవార్త సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నెల్లూరు జిల్లా కలెక్టర్‌ని ఏపీ యానాదుల సంక్షేమ సంఘం కలిసి కృష్ణపట్నం చలివేంద్ర యానాదుల గ్రామాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవటం జరిగింది. కృష్ణపట్నం పోర్ట్‌లో గిరిజన యానాదులను చాపలు పట్టనీకుండా బకింగ్ కెనాల్ కాలువకు బీసీ అదర్ కమ్యూనిటీ వారు అడ్డుగా చాపల వలలను కట్టడం వలన దిగునున్న చలివేంద్ర వరకు చాపలు రానందువలన మనవారికి జీవన వృత్తి లేకుండా పోవడంతో మనవారికి ప్యాకేజీ కూడా ఆదోని కంపెనీ వారు ఇవ్వటలేదు. ఆదోని కంపెనీ వారు, ఇతర బీసీలకు ఇతర కమ్యూనిటీ వారికి ఆదోని కంపెనీ వారు ప్యాకేజీ ఇస్తున్నారు. మరి మన యానాదులకు ప్యాకేజీ మాత్రం ఇవ్వకపోవడంతో మనవారికి పూట గడవటం కష్టమైనది. యానాదులకు జీవన వృత్తి చేపల వేట, ప్యాకేజీ ఇచ్చే వరకు కృష్ణపట్నం పోర్ట్‌లో పోరాటం చేస్తుందని ఏపీ యానాదుల సంక్షేమ సంఘం పోరాడుతుందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో చైర్మన్ బిఎల్ శేఖర్ కోట్లపాటి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు చౌటూరు శీనయ్య, ప్రధాన కార్యదర్శి వేందోటి సురేంద్ర, ఉపాధ్యక్షుడు చౌటూరు శ్రీనివాసులు, యూత్ విభాగ కన్వీనర్ మాలికల నాగరాజు, చలివేంద్ర గ్రామస్తులు వెంకటేశ్వర్లు, పోలమ్మ పత్రా ఏడుకొండలు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం :ఎస్పి జి. కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, జులై 22, ప్రభాతవార్త** స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 63 ఫిర్యాదులు అందాయి. స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరతిగతిన స్పందించి, పరిష్కరించాలని ఎస్పి జి. కృష్ణకాంత్ పోలీస్ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్న ఆయన బాధితుల నుండి ఫిర్యాదులు అందుకుని వారికి స్వాంతన చేకూర్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..** బ్రెయిన్ కాపిటల్ కంపెనీ అనే నకిలీ సంస్థలో వాటా పేరుతో కోటి ఎనభై లక్షలు నగదు తీసుకొని మోసం చేసిన వారిపై చర్యలు తీసుకొని మా డబ్బులు తిరిగి ఇప్పించాలని వేదాయపాలెంనకు చెందిన ఆవుల కార్తీక్ ఫిర్యాదు చేసారు. అధిక కట్నం కట్నం కోసం, అత్త, మామ, భర్త వేధింపులకు గురి చేస్తున్నారనే విషయమై నెల్లూరు టౌన్‌కు చెందిన మహిళ ఫిర్యాదు చేసారు. హత్యాయత్నం కేసులో ముద్దాయిపై త్వరితగతన చర్యలు కొరకు సవాబ్ పేటకు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేసారు.భర్త మరణాంతరం భర్తకు సంబంధించిన ఆస్థి విషయమై అత్తింటివారి వేధింపుల గురించి నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి క్రైం ఎవిఆర్‌పిబి ప్రసాద్, ట్రాఫిక్ డిఎస్పి శ్రీనివాసులు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యను ఆహ్వానించిన తటవర్తి రమేష్



**కావలి, జులై 22 ప్రభాతవార్త :** కావలి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఆగస్టు 18వ తేది ప్రమాణస్వీకారోత్సవం జరుగుతున్న సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖ నేత శ్రీరాం రాజగోపాల్ తాతయ్యను కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ ఆహ్వానించారు. జగ్గయ్యపేటలో ఆయనను కలిసి ప్రమాణస్వీకారానికి విచ్చేయాలని తటవర్తి కోరారు. తటవర్తి వెంట ఆర్యవైశ్య మహాసభ ఇసి సభ్యులు, వామ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తటవర్తి వాసు, కంచర్ల చక్రి తదితరులు పాల్గొన్నారు.

## జట్లకొండూరులో భూముల గోల్‌మాల్..?




**మనుబోలు, జులై 22, ప్రభాతవార్త :** మండలంలోని బండేపల్లి రెవెన్యూ పరిధిలోని జట్లకొండూరు గ్రామంలో అసైన్డ్‌మెంట్ భూములు గోల్‌మాల్ జరుగుతున్నట్లు సమాచారం. గత ప్రభుత్వం 2023 సంవత్సరంలో ఫ్రీ హోల్డ్ కింద అసైన్డ్‌మెంట్ భూములు అమ్మకాలు, కొనుగోలు చేసుకోవచ్చనే దానిని అడ్డుపెట్టుకుని అసైన్డ్‌మెంట్ భూముల పైన పలువురు కన్ను పడింది. ఈ క్రమంలో తిరుపతి, పొదలకూరుకు చెందిన ముగ్గురు వ్యక్తులు జట్లకొండూరు నిరుపేద భూముల పైన కన్నేశారు. ఈ ప్రయత్నంలో వీరి ముగ్గురు వ్యక్తులు రెవెన్యూ కార్యాలయంలో లాబింగ్‌లు జరుపుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కొండూరుకు చెందిన ఎస్సీల భూములు కొనుగోలు చేసి తమ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు గ్రామంలో ఈ వ్యవహారం గందరగోళానికి తెరలేపింది. ఈ పనిలో రాత్రి 7గంటల వరకు కార్యాలయంలో పని చేయడం విమర్శలకు దారితీస్తుంది. సర్వే నెంబరు 426లో రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల పేర్లతో పొలాలు రెవెన్యూ రికార్డులో రాయించడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. అవే పొలాలు తిరిగి రిజిష్టర్లు, విక్రయాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ రికార్డులు తారుమారు చేసే పనిలో కొందరు అధికారులు విమర్శలు ఎదుర్కొంటున్నారు. భూముల రేట్లు గణనీయంగా పెరగడంతో అసైన్డ్‌మెంట్ భూములు కూడా రిజిష్టర్ చేసేస్తున్నారు. ఈ గ్రామంలో ఎక్కడెక్కడ భూములు కొనుగోలు, అమ్మకాలు జరిగాయన్న విషయాలను కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వీటి అక్రమాలపైన ఏసీబీని ఆశ్రయిస్తామని బాధిత రైతులు చెప్తున్నారు. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచి అసైన్డ్‌మెంట్ రికార్డులు గోల్‌మాల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు, ఇదే పనిలో కొందరు కార్యాలయం చుట్టు రెవెన్యూ అధికారులను తప్పుదోవ పరుస్తున్నట్లు సమాచారం. వీటిపైన విచారణ జరిపి రెవెన్యూ రికార్డులు మారుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పంచాయతీల్లో గ్రామ సభలు



**ఉలవపాడు, జులై 22, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని కరేడు, మన్నేటికోట, ఆత్మకూరు పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు కీలకమని సర్పంచ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.విజయ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన చేయరాదని, ప్రతి ఇంటిలో మరుగుదొడ్లు అన్ని గ్రామీణ కుటుంబాలు నిర్మించుకోవాలని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ భోజనం చేసే ముందు చేతులను శుభ్రం చేసుకోవాలని వేడి చేసి చల్లార్చిన నీరు తాగాలని ఆమె ప్రజలకు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభ్యసనాపద్ధతులతో సత్ఫలితాలు




**వలేటివారిపాలెం జూలై 22, ప్రభాతవార్త :** విద్యాబోధనలో అభ్యసనాపద్ధతులు పాటిస్తే సత్ఫలితాలు వస్తాయని మాలకొండరాయునిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పాఠశాలలో ఆవరణలో "శిక్షా సప్తాహ" కార్యక్రమం నిర వ్వహించారు.స్థానిక వనరులతో బోదనాభ్యసన సామాగ్రిని తయారుచేసి ప్రదర్శించారు.విద్యార్థులకు పలుఅభ్యసనా పద్ధతులను వివరించారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయ వచ్చున్నారు.ఆటపాటల ద్వారా చిన్నారుల మనసును పాఠశాలవైపు ఆకర్షించవచ్చున్నారు.తద్వారా మెరుగైన పలితాలు రాబట్టడాన్ని వివరించారు.పాఠ్యాంశాలను ప్రయోగాత్మకపద్ధతిలో బోధిస్తే విద్యార్థుల మనస్సుకు హత్తుకుపోతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని తిరుమలతోపాటు పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూలులో శిక్షా సప్తాహ్ ప్రారంభం

**కావలి, జులై 22 ప్రభాతవార్త :** కావలి జిల్లా పరిషత్ హైస్కూలులో సోమవారం శిక్షా సప్తాహ్‌ను జిల్లా అకౌంట్స్ మానిటరింగ్ ఆఫీసర్ జి.సుధాకర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల చేత చేయించిన బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు తిలకించి ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కావలి ఉప విద్యాశాఖాధికారి టి.రఘురామయ్య, ఎంఇవోలు గోవిందయ్య,సి.హెచ్.వెంకట సుబ్బయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు ఎ.బి.నీరజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదం : ఇరువరికి గాయాలు

**వలేటివారిపాలెం జూలై 22, ప్రభాతవార్త :** మండలంలోని జాతీయరహదారిపై బొంతవారిపాలెం సమీపాన సోమవారం సాయంకాలం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇరువురికి గాయాలైనాయి.ఈ సమాచారం అందుకున్న 108సిబ్బంది పి.వాణి,పి.వేణులు సంఘఠనాస్థలికి వెళ్లి ప్రథమచికిత్స చేశారు.అనంతరం మెరుగైన చికిత్స నిమిత ం క్షతగాత్రులను కందుకూరు ఏరియావైద్యశాలకు తరలించారు.మండలంలోని బంగారక్కపాలెంకు చెందిన జె.మాల్యాద్రి 58 కందుకూరునుంచి వలేటివారిపాలెం వైపు,చెర్లోపాలెంకు చెందిన నారాయణ బొంతవారిపాలెంలో పనిముగించుకొని కందుకూరు వైపు వస్తున్నారు. ఈ నేపద్యంలో ఈ సంఘఠన చోటుచేసుకోవడం గమనార్హం.కాగా మాల్యాద్రికి బలమైన గాయాలు తగిలాయి.

## నేటినుండి ఆదార్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం.

**కలిగిరి, జూలై22, ప్రభాతవార్త ;** కలిగిరి మండలంలో నేటినుండి(మంగళవారం) ప్రత్యేక ఆదార్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని కలిగిరి మండల అభివృద్ధి అధికారి రామ సుబ్బరాయుడు తెలిపారు.5రోజుల పాటు జరిగే ఈఈకార్యక్రమంలో అవసరమైన వారు ఈకార్యక్రమాన్ని తప్పక సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఇందులో కొత్తగా ఆదార్ ఎన్రోల్ మెంట్,ఆదార్‌నందు చిరునామా మార్పులు, ఇకెవైసి తదితర అవకాశాలు ప్రభుత్వం కల్పించబడిందన్నారు.5రోజులపాటు జరిగే ఈకార్యక్రమం 23న పెద్దకొండూరుసచివాలయం,24,25వ తేదీలలో శిద్దనకొండూరు సచివాలయం , 26,27వ తేదీలలో క్రాకుటూరుసచివాలయ పరిదిలో జరుగుతాయని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు.

## ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం



**నెల్లూరు అర్బన్, జులై 22, ప్రభాతవార్త :** ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్‌ని కలిసి మసీదుల మరమ్మత్తుల విషయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియో ఉల్ హక్, జేఎసి రాష్ట్ర నాయకులు షేక్ ఆసిఫ్ పాషా, జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడారు. నెల్లూరు నగరంలో అనేక మసీదుల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగాఅందుకు గాను గత ప్రభుత్వం 27 మసీదులను గుర్తించి వారి మసీదుల ముతవల్లిలను సంప్రదించి ఆయా మసీదులను పర్యటించి ఏ ఏ మసీదులకు ఎంత సివిల్ వర్కు అవసరమూ ఉందో ఆయా డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్‌ల ద్వారా ఎస్టిమేషన్ తీసుకుని రెండు కోట్లు నిధులు కేటాయించి టెండర్ల ద్వారా పనులు మంజూరు చేసి అనుమతులు కూడా మసీదుల ముతవల్లిలకు అందజేయడం జరిగింది. మసీదుల మరమ్మత్తుల పనులు ప్రారంభం అయ్యే సమయానికి ఎలక్షన్ కోడ్ వల్లన పనులు ప్రారంభం కాలేదు. ఎలక్షన్ తరువాతా పనులు తిరిగి ప్రారంభిస్తారని చెప్పడం జరిగింది. ఎలక్షన్లు అయిపోయి ప్రభుత్వం మారిపోయిన అధికారులు మసీదు మరమ్మతులు పనులు ప్రారంభం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ముస్లీం మైనారిటీ ఆర్థిక పరిస్థితి అసలే అంత అంత మాత్రం అధికారులు నిర్లక్ష్యం చేయడం దారుణం. అందువల్ల జిల్లా కలెక్టర్ స్పందించి త్వరలో మసీదు మరమ్మత్తుల పనులు ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో హాజి ఖాదర్ మోహిద్దీన్, మోహమ్మద్ షాహుల్, హాజీ ఎస్ఎం బాషా, హాజీ సందాని, మోహమ్మద్ యూనిస్, షేక్ సుబాహన్ బాషా, మసీదు, ముతవల్లిలు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు లెప్రసీపై అవగాహన




**చేజర్ల జులై 22 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని ఆదూరుపల్లిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల పాఠశాలలోని విద్యార్థినులకు లెప్రసీ వ్యాధిపై అవగాహన కల్పించారు. జిల్లా లెప్రసి ప్రోగ్రామ్‌ంగ్ అధికారి డాక్టర్ సురేంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్ధులకు లెప్రసీపై అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు విద్యార్ధులు బోజనం చేసే సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు.అలాగే ఎలాంటి అంటు వ్యాధులు రాకుండా విద్యార్ధులు పరిశుభ్రంగా,జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్ధులతో కలిసి అధికారులు మధ్యహ్న భోజనం చేశారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నవీన్, గురుకులపాఠశాల ప్రిన్సిఫల్ బి.శైలాజా కుమారి, స్కూల్ ప్రిన్సిపల్ నరసింహులు, జిల్లా పిజియోదెరపి డాక్టర్ మోహన్‌రావు,వైద్యసిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## షిరిడీ సాయిబాబా గ్రామోత్సోహం



**కలిగిరి, జూలై22, ప్రభాతవార్త :** కలిగిరిలో వెలసిసిన సాయిబాబా మందిరంలో సోమవారం గ్రామోత్సవం జరిగింది.మందిర కమిటీ ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో బాబా గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మేళతాళాలు, సాంస్కృతిక కార్యక్రమాల మద్యన బాబా ఊరేగింపు కన్నుల పండుగలా జరిగింది. గురుపౌర్ణమి సందర్భంగా గత మూడురోజులుగా కలిగిరిలో వేడుకలు ఘనంగా నిర్వహించగా బాబా గ్రామోత్సహంతో గురుపౌర్ణమి వేడుకలు ముగిశాయి.

# వేడుకగా అశ్వద్ధనారాయణస్వామి కళ్యాణం





**సంగం జులై 22 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలోని సాయిబాబా సన్నిధిలో గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా అశ్వద్ధ నారాయణస్వామి కళ్యాణం అత్యంత వేడుగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున ఈ కళ్యాణాన్ని తిలకించారు. అశ్వద్‌నారాయణస్వామి కళ్యాణం యొక్క విశిష్టత గురించి భక్తులకు అర్చకులు వివరించారు. మద్యహ్నం భక్తులకు ఉభయకర్తలు అన్నప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గోన్నారు.

# విద్యాభోధనలో ప్రయోగాత్మకపద్దతులు పాటించాలి



**కందుకూరు జూలై 22, ప్రభాతవార్త :** విద్యాభోధనలో ప్రయోగాత్మకపద్ధతులు పాటిస్తే సత్ఫలితాలు వస్తాయని కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాదరి అన్నారు.ఇందుకోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన "శిక్షా సప్తాహ కార్యక్రమాన్ని" సది వ్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం ఆమె కందుకూరు జిల్లాపరిషత్ బాలికల ఉన్న తపాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయవిద్యావిదానంలో బాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా ఈ నెల 22నుంచి 28వతేదీ వరకు ఈ కార్యక్రమంను అన్ని పాఠశాలలో అమలు చేయాలని ఆమె సూచించారు. అందుబాటులో ఉన్న వనరులును ఉపయోగించి అభ్యసనాపద్ధతులు తయారు చేసుకోవాలన్నా రు. పాఠశాలలో విద్యార్దులు ప్రదర్శించిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను సబ్జక్టులవారీగా పరిశీలిం చారు. పూర్తి వివరాలను డిప్యూటీ డీఈవో ప్రసఆదరావు, ఎంఈవో కె.సుబ్బారెడ్డిలు సబ్‌కలెక్టర్ విద్యాదరికి వివరించారు.కందుకూరు బాలుర పాఠశాల, కేజీబీవీ విద్యార్దులు తయారుచేసిన టీఎల్ఎంను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ద్వారకా రాణి, ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరెడ్డి, పార్వతి, సీసీ రవితేజ, ప్రతభ,రమణారెడ్డి, అమూల్యరవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్‌లను వెంటనే పునరుద్దరించాలి

**నెల్లూరు అర్బన్, జులై 22, ప్రభాతవార్త :** ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్‌లను వెంటనే పునరుద్ధరించాలని, దళిత గిరిజన యువకులకు రుణ సౌకర్యాలు కల్పించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్ సెల్‌లో అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్ పార్టీ పరిపాలించిన సమయంలో దళిత గిరిజన కార్పొరేషన్‌లను పూర్తిగా ఎత్తివేసారని తెలిపారు. కోట్లాది రూపాయిల డబ్బు తీసుకొని అమ్మఒడికి ఇతర కాంట్రాక్టర్లకు ఇచ్చారని తెలిపారు. ఫలితంగా దళిత గిరిజన యువకులు ఉపాధి అవకాశాలు లేక కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఎన్ఎస్ఎఫ్‌డిసి సిధులతోటి కోట్లాది రూపాయిలు భూమి కొనుగోలు పథకాలు, వాహన సౌకర్యాలు, ట్రాక్టర్లు, వందలాది మందికి ఆటోలు ప్రతి సంవత్సరం ఇచ్చేవారని తెలిపారు. వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని ఎత్తివేసారని తెలిపారు. అన్ని ఎత్తివేయడమే కాకుండా 27 సంక్షేమ పథకాలను రద్దు చేసారని అన్నారు. బడుగువర్గాలు అందరు కూడా టిడిపికి ఓటు వేసి గెలిపిస్తే ఎస్‌సి ఎస్‌టి కార్పొరేషన్‌ల గురించి పట్టించుకోలేదని తెలిపారు. కావున తక్షణమే చంద్రన్న ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను పునరుద్ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనయ్య, కె. శివయ్య, జ్యోతి, జాను, ఎనమాల పోలయ్య, రఘు రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యయే పిల్లలకు ఉజ్వల భవిష్యత్



**కావలి రూరల్, జులై 22 ప్రభాతవార్త :** పిల్లలను వారి తల్లిదండ్రులు పాఠశాలలకు పంపించి విద్య చెప్పించినట్లయితే అదే వారికి ఉజ్వల భవిష్యత్ అవుతుందని డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు డాక్టర్ రామ్‌సెంటర్, విశ్వోదయ జవహర్ భారతి ఆధ్వర్యంలో సోమవారం పలకలు, పుస్తకాలు, పెన్సిళ్లు, గర్భవతులకు ఐరన్ సిరప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డిలు మాట్లాడారు. గిరిజన కాలనీలోని బాలబాలికలను వారి తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించాలన్నారు. పిల్లలను శ్రద్ధగా చదివించినట్లయితే వారు ఉన్నత స్థాయికి చేరుకుని అందరి మన్ననలు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయరాలు శారద, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో అనాద మృతి



**జలదంకి, జులై22, ప్రభాతవార్త :** జలదంకి ఆర్‌టిసి బస్టాండ్‌లో ఓఅనాద సోమవారం మృతిచెందాడు.మృతుడు గత నాలుగైదు నెలలనుంచిబాస్టాండే నివాసంగ చేసుకొని చిత్తుకాగితాలు,వాటర్ ఖాళీ బాటిల్లు ఏరుకొంటు వాటిద్వార వచ్చే కొద్దోగొప్పో పైసలుతో కడుపునింపుకొనిజీవనం సాగిస్తున్నాడు.ప్రతిరోజు ఉదయాన్నే లేచి తన పనికితాను వెళ్ళే అనాద సోమవారం మద్యాహ్నాం వరకుకూడా పడుకొనే వున్నాడు.స్థానికులకు అనుమానంవచ్చి దగ్గరికి వెళ్ళి పరికించిచూశారు.చలనంలేని స్థితిలో వుండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు.వారు వెంటనే బస్టాండు వద్దకు చేరుకొని పంచాయతీ కార్యదర్శికి విషయం తెలియజేశారు.కార్యదర్శి,పంచాయతీ ఉపసర్పంచ్ కూరపాటిమాలకొండారెడ్డిలు పరిశీలించి మృతిచెందినట్లు నిర్దారించి ఖనన కార్యక్రామాలు చేశారు.

## టిడిపిలో కష్టించిన వారికి పదవులు దక్కేనా



**వరికుంటపాడు, జులై 22, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీకి అత్యంత కంచుకోటైన వరికుంటపాడు మండలంలో ప్రతిపక్షంలోకూడ కార్యకర్తలకు అండగ నిలబడి పారీటి నిలబెట్టిన వ్యక్తి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉదయగరి ఎంఎల్ఎ అభ్యర్థిగ కాకర్ల సురేష్ ఎంపి అభ్యర్థిగ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం తనదైన పాత్ర వహించి భారీ మెజారిటి సాధించడంలో ప్రముఖ పాత్ర వహించిన ఉదయగరి మాజీ ఎఎమ్‌సి చైర్మన్ వరికుంటపాడు టిడిపి అధ్యక్షుడు చంద్ర మధుసూదనరావుకు రాష్ట్ర నామినేటెడ్ పదవుల్లో కీలకమైన పదవి రావాలంటు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు తమ ఆశాభావాన్ని వ్యక్తంచేస్తున్నారు.ఎమ్ఎల్ఎగ కాకర్ల గెలుపులో మూడువేలకు పైగ మెజారిటిలో వరికుంటపాడు మండలంలో సాధించిదంటే అది చంద్ర మధుసూదన్‌రావు పడిన కష్టానికి దక్కిన ఫలితమేనని కార్యకర్తలు కొనియాడుతున్నారు.గత ఇరవై ఏళ్ళనుండి తెలుగుదేశంపార్టీ సిద్దాంతాల కనుగుణంగ పార్టీ అభివృద్ధికోసం కష్టించిన వ్యక్తి చంద్ర మధుసూదన్‌రావని నేతలు ప్రశంశిస్తున్నారు మెట్టప్రాంతమైన వరికుంటపాడులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకోసం అన్ని వేళలా అందుబాటులోవుంటు ప్రజాక్షేమమే ధేయంగ పనిచేస్తు న్న చంద్రకు రాష్ట్ర నాయకత్వం కీలకమైన పదవిని రావాలని కోరుతున్నారు.గతంలో దనికుల నరసింహారావు రాష్ట్ర గ్రందాలయాల చైర్మన్‌గ వరికుంటపాడునుంచి ప్రాతినిద్యం వహించారని నేడు అలాంటి కీలకమైన పదవే చంద్ర మధుసూదన్‌రావుకు సైతం వరించాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎంఎల్ఎ కాకర్ల గెలుపులో వరికుంటపాడు మండలంనుంచి బారీ మెజారిటి తీసు కువచ్చిన మధుసూదన్‌రావుకు రాష్ట్రంలో కీలక పదవి అప్పజెప్పితే పార్టీని మరింత ముందుకు తీసుకెళుతారని ఇచ్చిన పదవికి సైతం తగిన న్యాయం చేయగలిగిన ఏకైక నేత చంద్ర మధుసూదన్‌రావు కాబట్టి రాష్ట్రంలో పార్టీ అదిస్టానం గుర్తించి ఆయనకు తగిన గౌరవం ఇవ్వాలని అందరి ఆకాంక్షగ వుంది.

## పారిశుద్య పనులను వేగవంతం చేయండి



**వరికుంటపాటు, జులై 22, ప్రభాతవార్తః** వర్షాలు కురుస్తుండడంతొ గ్రామాలలో పారిశుద్య పనులను వేగవంతంగ చేయాలని ఎంపిడిఒ వెంకట కృష్ణకుమారి అన్నారు. సోమవారం వరికుంటపాడు గ్రామ సచివాలయంలో సర్పంచ్ కొండెపోగు దిలిప్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు.అలాగే వేంపాడులో సర్పంచ్ తాటపూడి విజయమ్మ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. వరికుంటపాడు గ్రామ సభలో సర్పంచ్ కొండిపోగు దిలిప్ మాట్లాడుతు వర్షాలు పడుతున్నందున ఎలాంటి వ్యాధులు ప్రభలకుండ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామంలో ఎప్పటికప్పుడు అన్ని శాఖల సచివాలయ సిబ్బంది పర్యవేక్షిస్తు సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.జలజీవన్ మిషన్‌కు సంబందించి జరుగుతున్న సర్వేలపై ఆరా తీశారు.ప్రతి అధికారి నిబద్ధతతో పనిచేసి అన్ని వేళల అందుబాటులో వుండాలనిసూచించారు. పంచాయతి కార్యదర్శులు సికిందర్,శ్రీనివాసులు,సచివాలయ సిబ్దంది తదితరులు పాల్గొన్నారు.

## వరిలో ఆకుముడత పురుగు



**కోవూరు, జూలై 22ప్రభాతవార్త :** వరిలో ప్రస్తుతం పలు ప్రాంతాల్లో ఆకుముడత తెగులు సోకిందని, రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు, కోవూరు, తదితర ప్రాంతాల్లో ఈ ఆకుముడత తెగులు సోకిన పొలాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో పలు విషయాలపై చర్చించారు. వరిపైరు లేత దశలో 70 రోజుల లోపల కార్ఫోహైడ్రో క్లోరైడ్ గుళికలు 8 కిలోలు, లేక క్లోరామ్ ట్రానిలీప్రోల్ గుళికలు 4 కిలోలు ఎకరానికి చొప్పున వేసుకోవాలని రైతులకు సూచించారు. ఒకవేళ పైరు వయస్సు 70 రోజులు దాటితే పురుగు ఉధృతి తక్కువగా ఉంటే కార్ఫోహైడ్రేడ్ 2జీ 0.2 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ పచ్చ పురుగు ఉధృతి నత్రజనిని ఎక్కువగా వాడినా.. పొటాష్ తక్కువగా వాడిన పొలాల్లో కనిపిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆఖరి దఫా ఎరువులను వాడే సమయంలో యూరియా తగ్గించి పొటాష్‌ను ఎకరాకు 35 కిలోలు వేసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలను తప్పక పాటించాలన్నారు. వ్యవసాయ సహాయకులు రాజశేఖర్, చైతన్య, హెహర్నిసా, రైతులు ఉన్నారు.

## 27న రాపూరు మండల సర్వసభ్య సమావేశం

**రాపూరు,జూలై22ప్రభాతవార్త :** రాపూరు మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 27వ తేది శనివారం నిర్వహించనున్నట్లు యంపీడీఓగంగయ్య సోమవారం తెలిపారు. ముందుగా ఈ నెల 24వ తేది బుదవారం సర్వసభ్య సమావేశం నిర్వహించాలనినిర్ణయించడం జరిగిందన్నారు. కాని అసెంబ్లీ సమావేశాల దృష్యా ఈ సమావేశాన్ని 27వ తేదికి మార్పు చేయడంజరిగిందన్నారు. యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న ఆధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్య అతిధిగావెంకటగిరి శాసన సభ్యుడు కురుగోండ్ల రామకృష్ణ హాజరైతారన్నారు.మండలంలోని అన్ని శాఖల అధికారులు వారిశాఖలకు సంబందించిన వివరాలతో సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు. మండలంలోని స్థానిక సంస్థలప్రజా ప్రతినిధులు,యంపీటీసీలు ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## ల్యాబ్ సేవలు సకాలంలో రోగులకు అందజేయాలి



**కోవూరు, జూలై 22, ప్రభాతవార్త :** సామాజిక ఆరోగ్య కేంద్రంలో వచ్చే రోగులకు సంబంధించి ల్యాబ్ రిపోర్టులను సకాలంలో రోగులకు అందించేలా టెక్నీషియన్లు తగు చొరవ తీసుకోవాలని జిల్లా క్షయ, టీబీ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రయోగశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన ల్యాబ్ టెక్నీషియన్లకు సూచించారు. ప్రయోగశాలకు వచ్చే రోగులను ఆదరించాలని , వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించకూడదని ఆయన పేర్కొన్నారు. ఏయే సేవలు అందుబాటులో ఉన్నాయో నోటీస్ బోర్డులో డిస్‌ప్లే చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ వంశీ, డాక్టర్ ఇమామ్, తదితరులు ఉన్నారు.

## కోటూరుపాడులో విద్యార్ధులకు విధ్యాసామగ్రీ పంపిణీ



**కోటూరుపాడు (రాపూరు), జూలై22, ప్రభాతవార్త :** మండలంలోని సిద్ధవరం గ్రామ పంచాయితీ పరిధిలోని కోటూరుపాడు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన గుమ్మా వెంకటేశ్వర్లు అనే యువకుడు శ్రీజా పాలకేంద్రం వారి ప్రోత్సాహంతో తన సోంత నిధులతో విద్యార్థులకు సోమవారం విద్యాసామాగ్రిని ఆందజేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు పెన్సిల్స్, నోట్ పుస్తకాలు, తదితర విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, గ్రామస్తులు భూపతి, శివ, గుమ్మా అశోక్,గుమ్మా సంతోష్, గుమ్మా తరుణ్ తదితరులు వున్నారు.

## బీసీజీ ఇంజక్షన్ పట్ల మరింత అవగాహన పెంచాలి



**కోవూరు, జూలై 22ప్రభాతవార్త :** జిల్లాలో 60 సంవత్సరాలు పైబడిన వారు బీసీజీ ఇంజక్షన్ వేసుకోవడం వలన వారిలో రోగనిరోధక శక్తి మరింత పెరుగుతుందని, దీనిపై వైద్యులు , వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని జిల్లా టీబీ , ఎయిడ్స్ , క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ బీసీజీ వ్యాక్సినేషన్ వేసేందుకు 6,89,268 మందికి లక్ష్యంగా గురినతంచడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 2,00,588 మందికి ఈ వ్యాక్సినేషన్ వేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న 769 ఉప కేంద్రాల పరిధిలో ప్రతి సోమ , గురువారం ఈ బీసీజీ వ్యాక్సినేషన్‌ను 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా బాలింతలు, గర్భవతులు, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు ఈ వ్యాక్సిన్ వేయడం జరగదన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల్లో ఈ వ్యాక్సినేషన్‌పై మరింత అవగాహన కల్పించేలా వైద్యులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, సుబ్రహ్మణ్యం, తదితరులు ఉన్నారు.

## పంటసాగు హక్కుపత్రంపై అవగాహన



**అనంతసాగరం,జులై22,ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు ,కామిరెడ్డిపాడు రైతుసేవా కేంద్రాల్లో సోమవారం వ్యవసాయాధికారి బి.శ్రీనివాసచక్రవర్తి పంటసాగుహక్కు పత్రంపై రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు పంటలను కైలుకు తీసుకున్నప్పుడు ఖచ్చితంగా పంటసాగు హక్కుపత్రం తీసుకోవాలని తద్వారా అన్ని రకాల పంట భీమాలు, ఇన్పుట్‌సబ్సిడీలు వర్తిసాయన్నారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు పి.వెంకటసుబ్బయ్య, మల్లెంకొండయ్య, రెవెన్యూ అధికారి మౌనిక, రైతులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి



**ఉలవపాడు, జులై 22, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు ఆధార్ కార్డు వివరాలు అప్‌డేట్ చేసుకోవాలని ఎంపీడీఓ ఎన్.విజయ సోమవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ చాకిచెర్ల పంచాయతీ పరిధిలోని శ్రీరామపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు స్పెషల్ మొబైల్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. కావున మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ సచివాలయ పరిధిలో చాటింపు వేయాలని ఆమె కార్యదర్శులకు ఆదేశించారు. కావున గ్రామంలోని ఎవరైనా ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారు సద్వినయోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి




**కావలి, జులై 22 ప్రభాతవార్త :** వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కావలి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో న్యాయవిజ్ఞాన సదస్సు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్.సాయికృష్ణ, కె.చంద్రశేఖర్‌రెడ్డి, లీగల్ ఎయిడ్ మెంబర్ ఇసకల సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యుడు యం.మాలకొండా రెడ్డి తదితరులు మాట్లాడారు. కావలి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికారిక సంస్థ చైర్మన్ యం.శోభ ఆదేశాల మేరకు హెల్మెట్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి ప్రాణరక్షణ పొందాలన్నారు. ప్రమాదం సంభవిస్తే హెల్మెట్ ధరించడం వల్ల తలకు ఎటువంటి గాయాలు తగలవన్నారు. హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధించడం జరుగుతుందన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి భవనం ఏర్పాటు చేయాలి



**కోవూరు, జూలై 22ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డు ప్రాంతంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో నిరుపయోగంగా పడి ఉన్న గదిని అంగన్‌వాడీ కేంద్రానికి ఏర్పాటు చేసేలా మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తగు చొరవ తీసుకోవాలని పడుగుపాడు టీడీపీ సీనియర్ నేతలు డి. శ్రీనివాసులు నాయుడు, విన్నకోట రాఖీలు కోరారు. స్థానిక మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో సోమవారం ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి రహీమ్‌తో నేతలు చర్చించారు. గతంలో దాదాపు 15 సంవత్సరాల పాటు ఈ గదిలోనే అంగన్‌వాడీ కేంద్రం ఉండేదని, ఇటీవల నాడు-నేడు పనుల కారణంగా అక్కడ ఉన్న అంగన్‌వాడీ కేంద్రం అద్దె భవనంలోకి వెళ్లిందని, ప్రస్తుతం ఈ పనులు పూర్తి కావడంతో తిరిగి ఆ భవనాన్ని అంగన్‌వాడీ కేంద్రానికి అందించేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవోను కోరారు. ఈ విషయమై ఎంపీడీవోతో చర్చిస్తానని ఎంఈవో వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రఫీ, ఫిరోజ్, సూరిశెట్టి శ్రీనివాసులు, తదితరులు ఉన్నరు.

## అందుబాటులో లేని కౌరుగుంట సచివాలయ సిబ్బంది



**దగదర్తి, జులై 22 ప్రభాతవార్త :** దగదర్తి మండలం కౌరుగుంట గ్రామ సచివాయంలో సిబ్బంది మధ్యాహ్నాం ఒంటి గంటపైన ఆఫీసులో వుండటం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో సచివాలయానికి వచ్చిన ప్రజలు సిబ్బంది లేకపోవడంతో నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. కనీసం సిబ్బంది ఏ పని మీద బయటకు వెళ్తున్నారో కూడా రికార్డులో నమోదు చేయడం లేదని తెలిపారు. పనుల మీద వచ్చిన ప్రజలకు సిబ్బంది లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని తెలిపారు. పనులు కాక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది కార్యాలయంలో వుండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అమ్మపేరుతో మొక్కలు నాటే కార్యక్రమం



**అనుమసముద్రంపేట,జులై22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో అమ్మపేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్.వెంకటరమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె.దొరస్వామిరెడ్డిల ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్కలు నాటడం కార్యక్రామన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈకార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంటి ఆవరణలో చెట్లను పెంచాలని కోరారు. చెట్లను కాపాడుకుంటే అవిమనల్ని కాపాడుతాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సిబ్బందికి అభినందనలు తెలిపిన విజయన్



**నెల్లూరు, జులై 22, ప్రభాతవార్త - వైద్యం :** బారాషాదర్గా రొట్టెల పండగలో నిరంతర విద్యుత్‌ను అందించిన అధికారులు, సిబ్బందికి విద్యుత్ శాఖ జిల్లా సూపరింటటెండెంట్ వి. విజయన్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విజయన్ మాట్లాడుతూ మాకు అన్ని విధాలా సూచనలు సహకారం అందించిన జిల్లా మంత్రులు పి. నారాయణకి, ఆనం రామనారాయణరెడ్డికి, రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు. అధికారులు, సిబ్బంది అంకితభావం, పట్టుదల, పనిపట్ల నిబద్ధత నిజంగా ఆకట్టుకున్నాయి. మీరందరూ అసాధారణమైన టీమ్ వర్క్ ప్రదర్శించారు. ఓవరాల్ ఇంచార్జ్ శేషాద్రి బాలచంద్ర, నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. శ్రీధర్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## దర్గానేర్మించుకోవడానికి స్దలాన్ని కేటాయించండి



**సీతారామపురం జులై 22 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని మారంరెడ్డిపల్లి పంచాయితీ పరిధిలోని గంధంవారి పల్లి గ్రామంలో నూతనంగా దర్గా నేర్మించుకోవడానికి ప్రభుత్వ స్దలాన్ని కేటాయించాలని కోరుతు స్దానిక నేత గాజులపల్లి చంద్రారెడ్డి ఆద్వర్యంలో గ్రామానికి చెందిన ముస్లీలు సోమవారం తహసిల్దారు కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతు గంధంవారిపల్లి గ్రామంలోని బస్టాండ్ పక్కన దర్గా వుండేదని నిత్యం ప్రార్దనలుచేసుకునే వారమని అయితే 167 బి నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా దర్గాను తొలగించారని కావున గంధం వారి పల్లి గ్రామానికి చెందిన 136/1 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిలో కొంత భూమిని నూతనంగా దర్గా నేర్మించుకోవడానికి కేటాయించాలని కోరితున్నట్లు వారు తెలిపారు.గతంలో 136/1 భూమి గ్రామ కంఠంలో ఉండేదని కాబట్టి నూతనంగా దర్గా నేర్మించుకోవడానికి సహకరించాలని మారంరెడ్డిపల్లి సర్పంచ్ గాజులపల్లి భారతి చంద్రారెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించారని తదుపరి అనుమతుల కోసం తహసిల్దారు కార్యాలయాన్ని సంద్రించామని అన్నారు. దయచేసి గంధం వారిపల్లి గ్రామంలో దర్గా ను నేర్మించుకోవడానికి స్దలాన్ని కోరుతున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన ముస్లీంలు షేక్.హుసేన్, ఖాజావలి, రజియా, సలీం,తదితరులు పాల్గోన్నారు.

## బోగోలు విద్యుత్ ఫీడర్‌లో అంతరాయం

**బిట్రగుంట, జులై 22 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని చెంచులక్ష్మీపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బోగోలు, విశ్వనాధరావుపేట టౌన్ ఫీడర్‌కు సరఫరా అయ్యే విద్యుత్ సాంకేతిక కారణాలతో అవరోధం ఏర్పడింది. దీంతో ఆదివారం రాత్రి మూడు గంటల పాటు, సోమవారం పగలు 6 గంటల పాటు విద్యుత్ సరఫరా లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. మరమ్మతులు యుద్దప్రాతిపదికపై చేపట్టి సరఫరాను పునరుద్దరిస్తామని అధికారులు చెబుతున్నారు.

## ఆధార్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**వింజమూరు జులై22,ప్రభాతవార్త :** మండలంలో 23వ తేదీ నుండి 27వరకు జరిగే ఆధార్ నమోదు ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ రాజేష్‌బాబు తెలిపారు. ఈనెల 23, 24తేదీల్లో గుండెమడకల, బుక్కాపురం సచివాలయాల్లో , వింజమూరు 1,2,3,4,5 సచివాలయాల్లో ,26న శంఖవరం, వింజమూరు 1,2,3,4,5 సచివాలయాలు, 27న ఊటుకూరు, చాకలికొండ, కాటేపల్లిలో నమోదు కార్యక్రమం జరుగుతుదని నూతనంగా నమోదు కావాల్సిన వారు ఆయా ధృవపత్రాలతో సచివాలయాల్లో సంప్రదించాలని కోరారు.

# అ'పూర్వ' సమ్మేళనం.. 20 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులు




**కోవూరు, జూలై 22 ప్రభాతవార్త :** 20 ఏళ్ల కిందట చదువుకున్న పూర్వ విద్యార్థినీ విద్యార్థులు ఆత్మీయ పలకరింపుతో ఆ పాఠశాల ప్రాంగణం పులకరించింది. వారంతా ఒకరినొకరు పరిచయం చేసుకుని ఆనంద బాష్పాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-5 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ జుల్ఫికర్ ఆలీ మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత తమ పాఠశాలను గుర్తు పెట్టుకుని ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతైనా అభినందనీయమన్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఎంవీ కృష్ణ మాట్లాడుతూ తమను ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించడం, ఈ గురుపూర్ణిమ సందర్భంగా తమను సన్మానించాలనే పూర్వ విద్యార్థుల ఆకాంక్ష, గురువుల పట్ల వారికి ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. 2004 సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఒక ప్రత్యేక సంఘంగా ఏర్పడి ఈ.సురేష్, ఎన్. వెంకయ్య,ఆర్. అరుణ, సురేంద్ర ,క్రాంతిరాజు, నరేంద్ర, అరుణ్‌కుమార్, మహేంద్ర, హరికృష్ణ , జి. నరేష్‌లు ఒక బృందంగా ఏర్పడి

## - నేస్తమా.. కుశలమా ..?

గత మూడు నెలలుగా ప్రత్యేక చొరవ తీసుకుని అప్పట్లో చదివిన విద్యార్థులందరినీ ఫోన్‌ల ద్వారా చర్చించి వారందరినీ కలిసికట్టుగా ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చొరవ తీసుకున్నారు. అప్పట్లో తమకు విద్యాబుద్ధులు అందించిన గురువులు ఎన్. వెంకట్రామ సుబ్బయ్య, ఏ. ప్రభావతి, కె. రామసుబ్బమ్మ,టి. బంగారమ్మ, పావురాల వేణు,జి. శివయ్య, కె. శైలజ, డి. భాస్కర్, పి. విజయలక్ష్మి, సీహెచ్ నాగరాజు, సీహెచ్ మల్లీశ్వరిలను పూలమాల , శాలువా, మెమెంటో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఏయే రంగాల్లో స్థిరపడ్డారో సభకు తెలియజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులంతా ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా వారు పరస్పరం ఒగక్షేమాలు అడిగి తెలుసుకుని ఎవరెవరు ఏయే పనుల్లో స్థిరపడ్డారో చెప్పుకున్నారు. చదువుకునే సమయంలోచేసే అల్లరి, ఉపాధ్యాయుల మందలింపు గురించి నెమరు వేసుకున్నారు, తాము ఆడుకున్న క్రీడామైదానం కలియతిరిగి పాఠశాలలోని తమ తరగతి గదులకు వెళ్లి తాము కూర్చున్న స్థలాలను చూసుకున్నారు. గురుపూర్ణిమ సందర్భంగా ఈ విధంగా తమ గురువులను సన్మానించుకోవడం తమకెంతో అదృష్టంగా ఉందని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన విశ్రాంత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మంచి రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్‌డబ్ల్యూ పరబ్రహ్మం, సంక్షేమాధికారి నాగరాజు, తదితరులు ఉన్నారు.



# నిర్ణీత సమయంలోప్రజా సమస్యలను పరిష్కరించండి

## అదనపు కమిషనర్ శర్మద



**నెల్లూరు కార్పొరేషన్,జూలై 22,ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను(పిజిఆర్ఎస్) నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమములో అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరిం చారు .ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆక్రమణలు,అనధికార కట్టడములు,కాలువల పూడికలు, ఆస్తి పన్నులకు సంబంధించిన అంశాలపై ప్ర జల నుంచి అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గృహాలలో సెప్టిక్ ట్యాంకులను 3 సంవత్సరాలకు ఒకసారి శుభ్రం చేసుకునేలా ప్రజలలో అవగాహన కల్పించేందుకు స్థానిక ఆమెనిటీ కార్యదర్శులు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుతో పాటు ఇంటింటి ప్రచారంతో అవగాహన కల్పించాలని సూచించారు

.జిల్లా కలెక్టర్ నేతృత్వంలో రొట్టెల పండుగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి విజయవంతం చేసినందుకు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు,సిబ్బందిని అదనపు కమిషనర్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.వర్షాకాలపు సమస్యలను అధిగమించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని,అండర్ బ్రిడ్జిలలో వర్షపు నీరు నిలవ కుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు.అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత,సిల్ట్ తొలగింపు పనులను చేపట్టాలని సూచించారు .పెండింగ్ లో ఉన్న ఫిర్యాదుల స్థితిగతులపై విభాగాలల వారీగా అధికారులతో సమీక్షించి వెంటనే పరిష్కరించాలని అదనపు కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్ -06,టౌన్‌ప్లానింగ్ -08,పబ్లిక్ హెల్త్-02,రెవెన్యూశాఖ -01,ఆప్కాస్-03 మొత్తం -20 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఇ సంపత్ కుమార్,మేనేజర్ ఇనాయతుల్లా ఇతరఅన్ని విభాగాల అధికారులు,సూపరెంటెండెంట్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్రపు డెక్కతో ఇలా.. నీరు పారేది ఎలా ..?



**కోవూరు, జూలై 22ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ప్రధాన ఇరిగేషన్ కాలువలు గుర్రపు డెక్క ఆకుతో పూర్తిగా నిండిపోయి ఉన్నాయి. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో ఈ గుర్రపు డెక్క ఆకు కారణంగా ఈ కాలువలో నీరు ప్రవహించే పరిస్థితి లేదు. ఒకవేళ అధిక మొత్తంలో వర్షాలు పడితే నీరంతా రోడ్డుపైగానీ, పొలాలపై గానీ వెళ్లే పరిస్థితి పలు ప్రాంతాల్లో చోటు చేసుకుంది. ఒకవైపు ఈ కాలువ మరమ్మతులను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతూనే ఉన్నా ఆశించిన మేర పనులు సక్రమంగా చేసిన దాఖలాలు లేవు. ఫలితంగా ఈ పనులు పూర్తి చేసిన కొద్ది రోజులకే మరలా గుర్రపు డెక్క ఆకుతో ఈ పారుదల కాలువలు నిండిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి ఈ ఇరిగేషన్ కాలువల్లో గుర్రపు డెక్క ఆకు మరలా రాకుండా శాశ్వతమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

# బ్లెస్ట్ హోమ్ పిల్లలకు దుప్పట్లు, విద్యా సామాగ్రి పంపిణీ



**కావలి రూరల్, జులై 22 ప్రభాతవార్త** మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్‌కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో బోగోలు నివాసి శనికల వెంకటేశ్వర్లు సహకారంతో శనికల జశ్వంత్ తృతీయ వర్ధంతి సందర్భంగా కావలి కచ్చేరిమిట్టలోని బ్లెస్ట్ హోమ్ పిల్లలకు చికెన్ బిర్యానీ, దుప్పట్లు, విద్యా సామాగ్రిని సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త కండే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్ ఆధ్వర్యంలో నడుస్తున్న బ్లెస్ట్ హోమ్ పిల్లలకు విద్యాసామాగ్రి, భోజన సదుపాయాన్ని కల్పించడం చాలా సంతోషంగా వుందన్నారు. రాయపాటి దిలీప్ చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఎంతో గర్వంగా వుందన్నారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలలో మా కుటుంబం పాలుపంచుకోవడం సంతోషంగా వుందని తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ నరేష్ మాట్లాడుతూ పేద పిల్లల పట్ల అంకితభావంతో పనిచేసే దిలీప్‌కుమార్ మరో ముందడుగు వేసి పేద పిల్లలను చదివించేందుకు కృషి చేస్తూ వారికి బంగారు భవిష్యత్ కల్పించేందుకు బ్లెస్ట్ హోమ్‌ను స్థాపించి సేవ చేయడం చాలా ఆనందంగా వుందన్నారు. రాయపాటి దిలీప్ మాట్లాడుతూ శనికల వెంకటేశ్వర్లు సహకారంతో వారి కుమారుడు శనికల జశ్వంత్ తృతీయ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు భోజనం, దుప్పట్లు, చాపలు, విద్యా సామాగ్రి పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కండే లావణ్య, వేగూరి దాసు, యం.ఎ.రవికుమార్, శ్రీదేవి, డానియాల్ బాబ్జి, షబ్బీర్, రావినూతల చిన్నకృష్ణ, పల్లవి, దాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక అంశాలపై మరింత అవగాహన అవసరం




**కోవూరు, జూలై 22ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక రంగాల్లో వస్తున్న అంశాలపై ఇంజనీరింగ్ విద్యార్థులు సమగ్రమైన అవగాహన చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 15వ తేది నుంచి ప్రారంభమైన ఏడబ్ల్యూఎస్ వర్క్‌షాప్ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా శిబిరాలను కళాశాలలో తరచుగా ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని మరింత విస్తృతం చేసుకోవడానికి ఇవి ఎంతో దోహదపడతాయన్నారు. ముఖ్యంగా క్లౌడ్ కంప్యూటింగ్ అనే సాంకేతిక అంశంపై సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతోనే ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగిందని డాక్టర్ యు. పెంచలయ్య వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏపీఎస్ఎస్‌డీసీ సహకారంతో ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగిందని కార్యక్రమ సమన్వయకర్త సీహెచ్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, ప్రోగ్రామ్ డీన్ పి. చక్రపాణి, అధ్యాపకులు ఉన్నారు.

# చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న వాహనాలు పట్టుకున్న పోలీసులు




**సంగం జులై 22 ప్రభాతవార్త** సంగం మండలం గాంధీజనసంఘం వద్ద అక్రమంగా చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న రెండు వాహనాలను సంగం ఎస్ఐ నాగార్జునరెడ్డి పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ వాహనాలలో నుండి చికెన్ వ్యర్థాలు హైవే రోడ్డుపైన చెల్లా చెదురుగా పడిపోవడంతో దుర్వాసనతో ప్రజలు అవస్థలు పడ్డారు. చికెన్ వ్యర్థాల వాహనాలలో వున్న వ్యర్థాలను గుంతతీసి పంచనామా చేయించిన ఎస్ఐ నాగార్జునరెడ్డి. ఎస్ఐ మాట్లాడుతు చికెన్ వ్యర్థాలు తొలగిస్తే కేసులు నమోదు చేస్తేమనా హెచ్చరించారు.

# అర్జీల పరిష్కారానికి సత్వరమే చర్యలు



**నెల్లూరు అర్బన్, జులై 22, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీ ల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల నుండి వచ్చిన సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలని చెప్పారు. వికలాంగులు, వృద్ధుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అర్జీలను పరిశీలించి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ సేథుమాధవన్, డిఆర్ఓ లవన్న, జడ్పి సిఈవో కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె. సాంబ శివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, డిటిసి చందర్, ఐసిడిఎస్‌పిడి హేనా సుజన్, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి




**కావలి, జులై 22 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని కావలి సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ రెహానాబేగం మాట్లాడారు. కార్మికులకు గతేడాది సమ్మె కాలం 16 రోజుల జీతాలు, రెండు హెల్త్ అలవెన్స్‌లను ఏడు నెలలైనా కార్మికులకు చెల్లించలేదన్నారు. ఇది చాలా అన్యాయమని కార్మికులు ఎలా బతకాలన్నారు. నిద్ర లేచింది మొదలు పారిశుధ్య పనులు చేస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతూ వున్న కార్మికులకు సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమన్నారు. అధికారులు స్పందించి ప్రతి నెల జీతాలు సకాలంలో ఇవ్వాలన్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. కార్మికులు ఆరోగ్యంగా ఆకలి బాధలు లేకుండా వుండే విధంగా చూడాలని ఆమె అధికారులను డిమాండ్ చేశారు. సిఐటియు సంఘం గౌరవాధ్యక్షుడు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ డైలీ కార్మికులకు మూడు నెలల జీతాలు ఇవ్వాల్సి వుందన్నారు. ప్రతి నెల జీతం ఇవ్వకుండా కార్మికుల్ని ఇబ్బందులకు గురిచేయడం మంచిపద్ధతి కాదన్నారు. కార్మికులను ఔట్ సోర్సింగ్‌లో చేర్చాల్సి వున్నప్పటికీ చేర్చకుండా కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికులకు ఇవ్వాల్సిన వస్తువులు కూడా ఇవ్వడం లేదన్నారు. కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకు లు తురక శీనయ్య, శివకోటయ్య, ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్, కె.బాబు, క్రాంతికుమార్, మహిళా నాయకులు పల్లెపాటి అనిత, లేటి రాజ్యలక్ష్మి, జ్యోతి, నారాయణమ్మ, గద్దె రాగమ్మ, సుకన్య, కార్మికులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు కదిలిన ఇరిగేషన్ అధికారులు !



కావలి, జులై 22 ప్రభాతవార్త కావలి మున్సి పాల్టీ పరిధిలో అక్రమ లేఅవుట్లు రాజ్యమే లు తూ పంట కాలువలు, వాగులు, వంకలు కబ్జా చేసినా మౌనం వహించిన ఇరిగేషన్ అధి కారులలో ఒక్కసారిగా చలనం వచ్చింది. వైసిపి పాలన పోయి టిడిపి ప్రభుత్వం రావడంతో ఇరిగేషన్ అధికారులు ఒక్కసారిగా వారి శాఖకు సంబంధించినవి కాపాడటంలో కార్యాలయాల నుంచి బయటకు వచ్చారు. ఇరిగేషన్‌కు సంబం ధించిన వాటిపై దృష్టి సారించారు. సోమవారం కావలి పట్టణం తుమ్మలపెంట రోడ్డు ఎస్టీ కాలనీ సమీపంలో ఉత్తరం వైపు మాయమైన పంట కాలువను మూడు, నాలుగు జెసిబిలతో ఇరిగేషన్ అధికారులు పునరుద్ధరించారు. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అనుచరులు వేసిన ఈ అక్రమ లేఅవుట్‌లో ఒకటిన్నర కిలోమీటరు పొడవు, మూడు మీటర్ల వెడల్పులో పంట కాలువను తవ్వేశారు. అయితే ఏ వైసిపి నేతదో ఈ అక్రమ లేఅవుట్ వివరాల్ని వెల్లడించడంలో అధికారులు నోరువిప్పడం లేదు. కావలిలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టడంతో ఇరిగేషన్ ఆస్తులు,రెవెన్యూ ఆస్తులు కబ్జాకోరల్లో నుంచి బయటకు తీసి పరిరక్షించాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పదేపదే అధికారులకు హుకుం జారీ చేయడం తెలిసిందే. ఈ నేపధ్యంలో ఇరిగేషన్ అధికారులు మౌన ముద్రను విడనాడి ఇరిగేషన్‌కు సంబంధించిన పంట కాలువలు, వరవ కాలువలను, అడ్డ కాలువలు, గుంటలు, చెరువుల్ని స్వాధీనం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. కావలి ఇరిగేషన్ అధికారులు ఒక్క సారిగా మూడు, నాలుగు జెసిబిలతో అక్రమ లేఅవుట్‌లోని రోడ్డును ధ్వంసం చేసి మూడు మీటర్ల వెడల్పుతో పంట కాలువను తీయడంతో కావలిలో తీవ్ర సంచలనం సృష్టించింది. అక్రమ లేఅవుట్‌దారుల గుండెల్లో గుబులు పుట్టించినట్లయింది. కావలి ఇరిగేషన్ ఇఇ కృష్ణమోహన్, డిఇ డి.ముజాయిత్, ఎఇ జె.కిరణ్‌కు మార్‌ల సారథ్యంలో ఆక్రమణలకు గురైన కాలువలను తీస్తున్నారు.

# ఆనం గెలుపొందడంతో మొక్కు తీర్చేకునేందుకు కాలి నడకన పెంచలకోనకు



**చేజర్ల జులై 22 ప్రభాతవార్త** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావడంతో ఆత్మకూరు నియోజకర్గం కూటమి అభ్యర్థిగా గెలుపొంది రాష్టా దేవదాయ,ధర్మదాయశాఖ మంత్రి కావడంతో మండల కేంద్రమైన చేజర్ల మండల పార్టీ అద్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి కుటుంబసభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు, కాలినడకన మొక్కు తీర్చుకునేందుకు సోమవార పెంచలకోనకు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా ఉదయం స్దానికంగా ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తరలివెళ్లా రు.ఆదూరుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు, చీర్ల వెంకటయ్య సంఘీభావం తెలిపారు.కొలపనాయుడు పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీనాయకులు అచ్చాల నారాయణరెడ్డి,అచ్చాల సుబ్బారెడ్డి వారికి మద్దతు తెలిపారు. గోవింద నామస్మరణతో పెంచలకోనకు మొక్కులు తీర్చుకునేందుకు తరలి వెళ్లారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రావి కృష్ణారెడ్డి,అరవగోపిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# మహిళలకు పూర్తి రక్షణ పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు అర్బన్, జులై 22, ప్రభాతవార్త** పనిచేసే ప్రదేశంలో మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తూ వారి గౌరవాన్ని కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలు పై అవగాహన కలిగించేందుకు తయారుచేసిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్ఓ లవన్న, ఐసిడిఎస్ పిడి హేనసుజన్, డిఎంహెచ్ఓ పెంచలయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగికంగా జరిగే దాడులను నిరోధించేందుకు ప్రతి కార్యాలయంలో కమిటీలు ఏర్పాటు చేయాల్సిందిగా సదరు కమిటీలలో సీనియర్ మహిళా ఉద్యోగితో పాటు ఎన్‌జివో ఉండేట్లుగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. పని ప్రదేశంలో మహిళలపై లైంగిక హింస వేధింపులు నివారణ చట్టంను అన్ని ప్రభుత్వం, ప్రైవేటు కార్యాలయాల్లో పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ విషయమై మహిళా ఉద్యోగులందరికీ సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు.

# కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌ని మాతృశాఖకు తిరిగి పంపు ఉత్తర్వులు

**నెల్లూరు కార్పొరేషన్,జూలై 22,ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ లో హెల్త్ ఆఫీసర్ గా పనిచేయుటకు డాక్టర్ పి.వెంకటరమణకు ఇచ్చిన డెప్యూటేషన్ ఉత్తర్వులను రద్దు పరిచి మాతృశాఖకు తిరిగి పంపించాలని ఎం.ఏ అండ్ యు.డి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాలు సోమవారం బయటకు వచ్చాయి.గతంలో మురళీ కృష్ణ 70 రెస్టారెంట్ పై చేసిన తనిఖీలు చట్టబద్ధమైన విధులు కాదని,అధికారికి అధికారులనను దుర్వినియోగం చేసినట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడముతో ఆయనను వెంటనే మాతృశాఖకు తిరిగి పంపించేందుకు ఉత్తర్వులు జారీ అయినాయి